COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : ఆగష్టు 23, 2016.

# సార్వత్రిక సమ్మెకు సిపిఎం సంపూర్ణ మద్దతు

సెప్టెంబర్ 2న 11 కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేస్తున్న సార్వత్రిక సమ్మెకు సిపిఎం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుంది. సమ్మె విజయవంతానికి సిపిఎం కార్యకర్తలు పాల్గొనాలని సిపియం పిలుపునిస్తుంది.

రాష్ట్రంలో సుమారు 65 రంగాల్లో 40 నుంచి 50 లక్షల మంది కార్మికులు పని చేస్తున్నారు. వీరి వేతనాలను సవరించి 10 ఏళ్లు గడిచిపోయింది. గత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి, చంద్రబాబు నాయుడు పాలనలో పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికులకు వేతనాలు పెంచకపోవడం దుర్మార్గం. వేతనాలను సవరించడానికి అడ్వయిజరీ బోర్డును ఇప్పటివరకు నియమించలేదు. చాలీచాలనీ వేతనాలతో కార్మికులు బతుకులీడుస్తున్నారు. నెలకు రూ.500 నుంచి 600ల కోట్లు కార్మికులు నష్టపోతున్నారు. మరోవైపు భవననిర్మాణ కార్మికుల సంక్షేమ నిధిని వారి సంక్షేమానికి కాకుండా ప్రభుత్వ ప్రచారార్భాటానికి దుర్వినియోగం చేస్తోంది.

రాష్ట్రంలో సహకార రంగంలో ఉన్న పంచదార పరిశ్రమలు, డైరీలు, పేపర్ పరిశ్రమలు, ఫెర్రో అల్లాయిస్, జ్యూట్‌మిల్లు వంటివి పెద్దసంఖ్యలో మూతపడి కార్మికులు రోడ్డున పడటానికి ప్రభుత్వాలు అనుసరించిన విధానాలే కారణం. ప్రభుత్వ పరిశ్రమలను కాపాడకుండా ప్రయివేటు పరిశ్రమలకు రూ.కోట్ల రాయితీలు కట్టబెట్టిందని తెలిపారు. రాష్ట్ర విభజన సందర్భంగా ఏర్పాటు చేసిన కమల్ నాథన్ కమిటీ ఒక్క ఎపిలోనే 1.42 లక్షల ఉద్యోగాలు ఖాళీలున్నాయని ప్రకటించినా భర్తీ చేయలేదన్నారు. చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడ్డాక 79,224 మందిఉద్యోగుల్ని విధుల నుంచి తొలగించింది. లక్షలాది అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను ఎన్నికల వాగ్దానం ప్రకారం పర్మినెంట్ చేయలదు. సమ్మెకు సంబంధించి ప్రభుత్వం సెప్టెంబర్ 2లోపే సంప్రదింపులు జరపాలని సిపియం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది.

టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సవరించిన కార్మికుల చట్టాలను ఉపసంహరించుకోవాలని సిపియం డిమాండ్ చేస్తుంది. కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని, కనీస వేతనాల అడ్వయిజరీ బోర్డును నియమించి పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలను పెంచాలని, మహిళా, కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేసి, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సిపియం డిమాండ్ చేస్తుంది.

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి